క్లుప్తంగా

ఆలయ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



పూజల్లో పాల్గొన్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: కుమ్మరిపేటలో ఉమా సహిత నీలకంఠే శ్వరస్వామి సహిత పంచాయతన ఆలయ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వైఎస్సార్ సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఉదయం ప్రతిష్ఠాపన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి, మార్పు దుర్గాప్రసాద్, గుజ్జల అప్పలరాజు, దాసరి అప్పన్న, అప్పు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌తో భరోసా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల : కూటమి ప్రభుత్వంలో వేధింపులకు గురైన వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు డిజిటల్ బుక్ భరోసాగా నిలుస్తుందని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండలం కె.ఎకె.నాయుడుపేటలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎటువంటి అన్యాయం జరిగినా క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, మండల పార్టీ అధ్యక్షులు బోర సాయిరాం, స్థానిక నాయకులు మజ్జి విజయకుమార్, యూత్ అధ్యక్షుడు పంచిరెడ్డి రాంబాబు, వరప్రసాద్, మండల కమిటీ నాయకులు ఇప్పిలి నర్సింహమూర్తి, కొయ్యాం ఉప సర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి దుంప ఈశ్వరరావు, జీరు అప్పలస్వామి, జీరు రామరాజు, దుంప ఢిల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు శిక్షణ



మాట్లాడుతున్న ఎల్‌డీఎం శ్రీనివాసరావు

శ్రీకాకుళం రూరల్: పెదగనగళ్లవానిపేటలో మహిళా మత్స్యకారులకు ఎస్‌హెచ్‌జీ నాబార్డ్ ఆధ్వర్యంలో సముద్రపు ఉత్పత్తులు, హస్తకళా రక్షణకు సంబంధించి 15 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం పేడాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ సముద్రతీర ప్రాంతాల్లో ఉండే వారు చేపలపైనే కాకుండా ఇతర ఉత్పత్తుల ద్వారా సంపద పొందేందుకు దృష్టి సారించాలన్నారు. డీసీసీబీ సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ బ్యాంకు రుణాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూత్‌క్లబ్ బెజ్జిపురం ప్రతినిధులు ప్రసాదరావు, ఏపీఎంలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు స్పందన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అభ్యుదయ, గీతం కళాశాలల సౌజన్యంతో జిల్లా నైపుణ్యా శాఖ శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఐదు జాబ్ మేళాలు నిర్వహించామని చెప్పారు. తాజా జాబ్‌మేళాకు 18 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు హాజరై 372 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ ఉజ్వల్, కళాశాల డైరెక్టర్ శ్రీధర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలపై అభిప్రాయ సేకరణ

గార: ఐవీఆర్ఎస్ ఫోన్‌కాల్స్‌లో వచ్చిన ఫిర్యాదులు, రెవెన్యూ పరమైన సేవలపై ఆర్డీవో కె.సాయిప్రత్యూష శుక్రవారం శాలిహుండం సచివాలయం వద్ద అభిప్రాయ సేకరణ చేపట్టారు. మ్యుటేషన్ తదితర సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.చక్రవర్తి, వీఆర్వో సునీల్ పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ఊరట

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై శుక్రవారం టీటీడీ కల్యాణ మండపంలో ఎలక్ట్రానిక్ వస్తువులు, గ్రాండ్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్, డిప్యూటీ కమిషనర్, జీఎస్టీ నోడల్ అధికారి స్వప్నదేవి, ఏఈడీ రఘునాథ్, జిల్లా జీఎస్టీ అధికారి చంద్రకళ, ఎన్జీఓ మాజీ గౌరవాధ్యక్షుడు చౌదరి పురుషోత్తంనాయుడు పాల్గొన్నారు.

రాజాం–శ్రీకాకుళం బస్సు ఎక్కడానికి ప్రయాణికుల పాట్లు



అరకొర బస్సులు..
సీట్ల కోసం పాట్లు!

- సరిపడా బస్సులు లేక తప్పని అవస్థలు
- బస్సు వచ్చిన వెంటనే తోపులాటలు
- సర్వీసులు పెంచాలంటున్న ప్రయాణికులు

జి.సిగడాం : కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రయాణికులకు ముప్పుతిప్పలు పెడుతోంది. మహిళలకు ఉచిత ప్రయాణం సంగతి అటుంచితే అసలు బస్సు ఎక్కేందుకు కూడా అవకాశం కలగడం లేదని ఇతర వర్గాల ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిక్కిరిసి బస్సులు ప్రయాణం సాగిస్తుండటంతో పలుచోట్ల ఆపడం లేదని, ఫలితంగా సకాలంలో గమ్యస్థానం చేకూరడం లేదని ఉద్యోగులు, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జి.సిగడాం తదితర మండలాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ఉదయం 7 నుంచి 9 గంటలు, సాయంత్రం 5 గంటల తర్వాత పరిస్థితి దారుణంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజాం–శ్రీకాకుళం, రాజాం–విజయనగరం రాకపోకలు సాగించే బస్సుల్లో ఎక్కేందుకు కూడా ఖాళీ ఉండటం లేదని, ప్రయాణికులకు సరిపడా బస్సులు లేకపోవడమే దీనికి కారణమని చెబుతున్నారు. బస్సుల్లో దాదాపు 90 శాతం వరకు మహిళలు ఉంటుండం, మిగిలిన 10 శాతం మంది పురుష ప్రయాణికులకు సీట్లు లేక పోవడంతో వారంతా నిల్చునే ప్రయాణాలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

బస్సుల్లేవ్..

జి.సిగడాం మండలంలో చెట్టుపొదిలాం, మధుపాం, బాతువ, పున్నాం, జాడ, జగన్నాథవలస, వెంకయ్యపేట, పెంట, నాగులవలస, వీఆర్‌పేట, సీతంపేట, నక్కపేట, టంకాల దిగ్గువలస, నిద్దాం, అద్వానంపేట తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి పూర్తిస్థాయిలో బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



బస్సులో ఇదీ పరిస్థితి

ప్రత్యేక సర్వీసులు నడపాలి

మహిళలకు ఉచిత బస్సు పథకంతో బస్సులన్నీ కిక్కిరిసి కనిపిస్తున్నాయి. చాలాచోట్ల బస్సులు ఆగుతున్నా లోపలికి వెళ్లేందుకు అవకాశం లేనంత రద్దీగా ఉంటున్నాయి. పాలకులు స్పందించి అదనపు సర్వీసులు ఏర్పాటు చేయాలి.

– పేడాడ శ్రీరామమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి

బస్సులు పునరుద్ధరించాలి..

శ్రీకాకుళం డిపో నుంచి పొందూరు నుంచి చెట్టుపొదిలాం, జి.సిగడాం, బాతువ మీదుగా చీపురుపల్లి బస్సు సర్వీసు నడిపేవారు. గతంలో ఈ సర్వీసు రద్దు చేశారు. స్త్రీశక్తి పథకం నేపథ్యంలో ఇలాంటి బస్సు సర్వీసులు పునరుద్ధరించాలి.

– బూటు అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు, బాతువ

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



జి.సిగడాం: సంతవురిటి విద్యార్థులతో ఉపాధ్యాయులు



రణస్థలం: ఎంపికైన కొచ్చెర్ల హైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులు

జి.సిగడాం: సంతవురిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దుర్గాప్రసాద్, భానుప్రసాద్, సీహెచ్ బాలాజీ, రాహుల్, గోపీచంద్, మహేష్‌లు ఖోఖో, కబడ్డీ, యోగా విభాగాల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కాలెపు వెంకటరావు తెలిపారు. ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో వీరు ప్రతిభ కనబరిచారని చెప్పారు. వీరిని వ్యాయామ ఉపాధ్యాయుడు వావిలపల్లి దాలినాయుడు, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

రణస్థలం: కొచ్చెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జె.భవాని, కె.భూలక్ష్మి, ఓ.రాజా, కె.విమలలు ఖోఖోలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కె.తిరుపతిరావు తెలిపారు. వీరితో పాటు పీఈటీ ఎం.వెంకటరమణను పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ బి.సూరి, ఉపాధ్యాయులు అభినందించారు.

పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలకం

గార: పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు కీలకమని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం గార మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ ఈసర్ల రఘు మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు, ట్రేడ్ లైసెన్సు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పీస గోపి, మార్పు దుర్గాపృథ్వీరాజ్, పీస శ్రీహరిరావు, చల్ల శ్రీనివాసరావు, గొలివి వెంకటరమణమూర్తి పాల్గొన్నారు.

జి.సిగడాం: పంచాయతీలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలంటే సర్పంచ్‌లే కీలక పాత్ర పోషించాలని ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు వెంకటరమణ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణారావు, డీఆర్‌పీలు వడగా గౌరీశంకరరావు, కోరుకొండ వెంకటేష్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యం కీలకం



సదస్సులో మాట్లాడుతున్న అధికారులు

శ్రీకాకుళం: శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే కీలకమని సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ డాక్టర్ ఎస్.శశిభూషణ్ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం శుక్రవారం శ్రీకాకుళం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏఎస్‌ఓ గోవిందరావు, ఐఈసీ, ఇన్‌చార్జ్ జీసీడీఓ ఉమా, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ బెండి సాయిరాం, మెంటల్ హెల్త్ కౌన్సిలర్లు పి.రాజశేఖర్, పి.సూర్యప్రభ, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆర్.సీతన్నాయుడు, హెచ్‌ఎం పి.సుజాత, ఎస్. గోవిందరావు, కె.తేజేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం పాతబస్టాండ్: మానసిక దివ్యాంగులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నగరంలోని బెహరా మనోవిజ్ఞాన కేంద్రం పరిశీలించారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: ఒత్తిడిని జయిస్తే సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు లయన్ డాక్టర్ పైడి సింధూర అన్నారు. శ్రీకాకుళం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో లయన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మానసిక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.మురళీకృష్ణ, ఎన్విరాన్‌మెంటల్ చైర్మన్ పొన్నాడ రవికుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం



డీసీసీబీకాలనీలో జనావాసాల మధ్య ఇదీ పరిస్థితి

- అధ్వానంగా విలీన పంచాయతీలు, శివారు కాలనీలు
- పట్టించుకోని అధికారులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కార్పొరేషన్ పేరుతో లక్షలాది రూపాయలు పన్నులు వసూలు చేస్తున్నా అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విలీన పంచాయతీలు, శివారు ప్రాంతాల కాలనీల్లో సమస్యలు తిష్ట వేసినా పట్టించుకునే వారే కరువయ్యారని వాపోతున్నారు. డీసీసీబీ కాలనీ, భవానీనగర్‌కాలనీ, ద్వారకానగర్, తిలక్ నగర్, ఏఎస్ఎన్‌కాలనీ, వరంకాలనీ, తోలపాలెం రోడ్డుతో పాటు అనేక ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో దట్టమైన మొక్కలు పెరిగిపోవడంతో ఇరుగుపొరుగు వారు ఇబ్బందులు పడుతున్నారు. విషసర్పాలకు నిలయంగా మారడంతో పాటు అక్కడి నుంచి సమీప ఇళ్లలోకి వచ్చేస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నారు. ఇక దోమల సంగతి సరేసరి. ఖాళీ స్థలాలకు ప్రత్యేకంగా పన్నులు వసూలు చేసి ఎత్తు చేసేలా చర్యలు చేపట్టాల్సి ఉన్నా ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.

ఇళ్లలోకి విష సర్పాలు..



ఖాళీ స్థలాల్లో మొక్కలు పెరిగిపోవడంతో విష సర్పాలు ఇళ్లలోకి వచ్చేస్తున్నాయి. చిన్న వర్షం పడినా నీరు చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.

– మణికిషోర్ పట్నాయక్, డీసీసీబీకాలనీ, శ్రీకాకుళం

బంగారం చోరీపై ఫిర్యాదు

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లాకేంద్రంలోని తిలక్‌నగర్‌లో కారగ్గి మీనా అనే యాంకర్ ఇంట్లో 35 గ్రాముల బంగారం చోరీకి గురైంది. గత నెల 21న మూడు బంగారు వస్తువులు బీరువాలో పెట్టానని, విజయవాడ వెళ్లివచ్చాక ఈ నెల 7న విజయనగరం పైడితల్లి అమ్మవారి దర్శనానికి బయల్దేరేందుకు నగలు వేసుకోవాలని బీరువా తెరిచి చూడగా కనిపించలేదని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు తెలిపారు.

ఆధ్యాత్మికత అలవరుచుకోవాలి



బి.కె.శారదకు నివాళులు అర్పిస్తున్న బ్రహ్మకుమారిలు

శ్రీకాకుళం కల్చరల్: ఆధ్యాత్మిక సేవలో జీవితం ధన్యమవుతుందని రాజయోగిని, ఆంధ్రా, కర్ణాటక ఆంధ్ర సబ్ జోనల్ ఇన్‌చార్జి బి.కె.లీల అన్నారు. ప్రజాపతి బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయం శ్రీకాకుళం కేంద్రం ఆధ్వర్యంలో పొన్నాడ రోడ్డులోని సీడీ కన్వెన్షన్‌లో రాజయోగిని బి.కె.శారద ప్రథమ వార్షిక సంస్మరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కేంద్రం నిర్వాహకురాలు బి.కె.జ్యోతి, బి.కె.భాగ్యలక్ష్మి, లక్ష్మీ, రాధ, శ్రీలక్ష్మీ, సరళ, ఉష, చిన్నబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల నిరసన



శ్రీకాకుళం పాతబస్టాండ్: కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగా విధుల నుంచి తొలగించిన తపాలా ఉద్యమ జాతీయ నాయకుడు మహాదేవయ్యను వెంటనే ఉద్యోగంలోకి తీసుకోవాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల సంక్షేమం సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం శ్రీకాకుళం తపాలా కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు గణపతి, బాబూరావు, యు.వి.రమణ, గురన్న తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో ట్రిపుల్ ఐటీ అధికారులు

ఎచ్చెర్ల : శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం (ఐఐఐటీ) విద్యార్థులు అఖిల భారత విశ్వవిద్యాలయాల యోగా చాంపియన్‌షిప్–2025కు ఎంపికయ్యారు. ఈ నెల 8, 9వ తేదీల్లో నూజివీడులో జరిగిన అంతర్ కళాశాల యోగా పోటీల్లో రాష్ట్ర స్థాయిలో బి.భావన, కె.మేఘన వ్యక్తిగత విభాగంలో అర్హత సాధించారు. బృంద విభాగంలో ఎం.హేమరితిక, పి.కారుణ్య, ఎన్.నళిని, ఏ.రాధిక, జి.మహేశ్వరి, ఇ.భరత్‌సాయి, పి.జవిత నాయుడు, ఎం.నవీన్‌కుమార్, కె.రాకేష్ అర్హత సాధించారు. వీరంతా నవంబర్ 24 నుంచి 28 వరకూ బెంగళూరులో జరగనున్న జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరిని వర్సిటీ సంచాలకులు ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ, పరిపాలనాధికారి డాక్టర్ మునిరామకృష్ణ, డీన్ డాక్టర్ శివరామకృష్ణ, ఫైనాన్స్ అధికారి డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ గేదెల రవి, యోగా విభాగాధిపతి డాక్టర్ ఈశ్వరరావు, యోగా అధ్యాపకులు అర్చన, జి.ధనుంజయ రావు, పీఆర్వో మామిడి షణ్ముఖరావు శుక్రవారం అభినందించారు.

పీపీపీ విధానంతో
పేద విద్యార్థులకు నష్టం



అజ్జరాంలో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి
- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

ఎచ్చెర్ల : రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు తలపెట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం అజ్జరాం గ్రామంలో ప్రారంభించారు. ర్యాలీ నిఅనంతరం బుడగట్లపాలేం, ఎస్ఎస్ఆర్‌పురం, కె.కె.నాయుడుపేట గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం జగనన్న నిర్మించిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం పెద్దలకు కట్టబెట్టి పేద విద్యార్థుల ఆశల నిర్వీర్యం చేస్తోందని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ ఉద్యమానికి అన్ని వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సనపల నారాయణరావు, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి జరుగుళ్ల శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు బోర సాయిరాం, వైస్ ఎంపీపీ బెండు రామారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, ఉపాధ్యక్షులు కోటిపాత్రుని హరికృష్ణ, మండల యూత్ అధ్యక్షులు పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బోర గోవిందరెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు కోటిపాత్రుని శివ, సోషల్ మీడియా అధ్యక్షుడు గవిరెడ్డి రవికుమార్, జనరల్ సెక్రటరీ వరప్రసాద్, ఉమామహేశ్వరరావు, దుంప చిన్నారెడ్డి, కారి తాతారావు, బోర గన్నయ్య, అంబటి రాంబాబు, ఇప్పిలి నరసింహమూర్తి, గొలివి రామకృష్ణ, బలగ గణపతి, నక్క రమణ, సాధు గణేష్, కర్రి గోవింద, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుంటే నష్టపోయేది పేద విద్యార్థులేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం నియోజకవర్గ (ధర్మాన క్యాంపు ఆఫీసు) కార్యాలయంలో నిర్వహించిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కూటమి నాయకుల అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రం అంధకారంలోకి వెళ్తోందన్నారు. కోటి సంతకాలు సేకరణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కళింగవైశ్య విభాగం అధ్యక్షుడు అంధవరపు సూరిబాబు, రాష్ట్ర వెలమ సంఘ అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, శ్రీకాకుళం పార్లమెంటరీ అబ్జర్వర్ కరిమి రాజేశ్వరరావు, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి బాణ నర్సింగరావు, స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్ చల్లా శ్రీను, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, రాష్ట్ర అగ్రికల్చర్ జోనల్ ప్రెసిడెంట్ గొండు రఘురామ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్ని ధనుంజయరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, జిల్లా యువజన విభాగం నాయకులు మార్పు పృథ్వీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు సాధు వైకుంఠం, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన రావు, గార మండల పార్టీ అధ్యక్షుడు పీస గోపి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు బోర నర్సునాయుడు, పార్టీ నాయకులు చల్లా రవికుమార్, మూకళ్ల తాతబాబు, పీస శ్రీహరి, రుప్ప అప్పలసూరి, కంచు వసంతరావు, గొలివి రమణ, మహమ్మద్‌బేగ్, ఊటపల్లి కృష్ణ, సీపాన రామారావు, బగ్గు అసిరినాయుడు, చీమల తారక్ పాల్గొన్నారు.



కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

ఆకట్టుకున్న వేషధారణ

లావేరు మండలం తామడ గ్రామంలో జరుగుతున్న గౌరీ పౌర్ణమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గౌరమ్మ నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాళికామాత వేషధారణలు ఆకట్టుకున్నాయి.

-రణస్థలం



వాహన క్రయవిక్రయాల్లో..
జర జాగ్రత్త!

- పేరు బదిలీ చేయించకపోతే చిక్కులే
- అపరిచితులకు అమ్మితే అంతే సంగతులు

శ్రీకాకుళం రూరల్: వాహనాల క్రయవిక్రయాల్లో జాగ్రత్తలు పాటించకపోతే చిక్కులు తప్పవు. అపరిచిత వ్యక్తులకు అమ్మితే ఇబ్బందులే. మీరు అమ్మిన వాహనం కొనుగోలుదారుడి పేరుమీద ట్రాన్స్‌ఫర్ కాకపోతే చిక్కులు తెచ్చుకున్నట్లే. సెకెండ్ హ్యాండ్ వాహన కొనుగోళ్లు, విక్రయాల్లో వాహనం ధ్రువపత్రాలు సక్రమమేనా, సదరు విక్రయదారు సరైన వ్యక్తేనా అనే వివరాలు తెలుసుకోవాలి. పొరపాటున వాహనాన్ని ట్రాన్స్‌ఫర్ చేయించకపోతే భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

మీదే బాధ్యత..

వాహన విక్రయాల్లో కొనుగోలుదారుడి పేరిట వాహనం బదిలీ కాకపోతే వచ్చే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. పాత వాహనాన్ని అమ్మిన తరువాత కొనుగోలుదారుడి పేరుమీద వాహనాన్ని ట్రాన్స్‌ఫర్ చేయని పక్షంలో సదరు వాహనం వల్ల ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే వాహనం ఎవరి పేరు మీద ఉంటే వారే బాధ్యత వహించే అవకాశముంది. ఆ వాహనాన్ని ఉపయోగించి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా బాధితుల ఫిర్యాదు మేరకు సదరు వాహనం ఎవరి పేరిట ఉంటే వారే శిక్షార్హులుగా పరిగణిస్తారు. ఒక్కో సందర్భంలో క్రిమినల్ కేసులతో పాటు జైలు జీవితాన్ని కూడా అనుభవించాల్సి వస్తుంది. పాత వాహనాల విక్రయాలు అధిక శాతం ప్రైవేట్ కన్సల్టెన్సీల ద్వారానే జరుగుతున్నాయి. అయితే పాత వాహనాలకు కొనుగోలుదారుడి పేరుమీద బదిలీ చేయించే ప్రక్రియపై ఇటు కన్సల్టెన్సీలు, అటు విక్రయదారులు అశ్రద్ధ వహిస్తున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.



విక్రయానికి సిద్ధంగా వాహనాలు

బదలాయింపు తప్పనిసరి



వాహనాల విక్రయాల్లో కొనుగోలుదారుడి పేరిట వాహనాన్ని బదిలీ చేయించకపోతే విక్రయదారుడే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఆ వాహనం ఎక్కడ యాక్సిడెంట్ చేసినా, ఏదైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా బండి ఎవరి పేరిట ఉంటే వారికి శిక్ష తప్పదు. వాహన క్రయ విక్రయాలకు సంబంధించి ఆర్థిక లావాదేవీల సమయంలోనూ వాహన యజమాని తన పేరిట ఉన్న ధ్రువ పత్రాలు సైతం అమ్మిన వారికి బదిలీ చేయించుకోవాలి.

– గంగాధర్, మోటార్ వాహన ఇన్‌స్పెక్టర్, శ్రీకాకుళం

దైవసేవగా భావించాలి

గార: ట్రస్ట్ బోర్డు సభ్యులకు వచ్చిన అవకాశాన్ని దైవసేవగా భావించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం శ్రీకూర్మనాథాలయ బోర్డు సభ్యురాలిగా గుండ్రేడి సంయుక్తతో ఈఓ కె.నరసింహనాయుడు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో సభ్యులు జి.స్వామినాయుడు, అంబటి రంగారావు, కైబాడ కుసుమ కుమారి పాల్గొన్నారు.